

జన్మదిన శుభాకాంక్షలు
విశ్వం అన్నకు హృదయపూర్వక
జన్మదిన శుభాకాంక్షలు
శ్రీ నల్లేరు విశ్వనాథ రెడ్డి గారు
వైఎస్ఆర్‌సిపి అదనపు సమన్వయకర్త
బద్వేలు నియోజకవర్గం
YSRCP
పోకల మల్లికార్జున్ రెడ్డి
మేనేజింగ్ డైరెక్టర్,
వివిఎస్ కన్‌స్ట్రక్షన్స్, రాజుపాలెం
వావిళ్ళ ప్రభంజన్ కుమార్
వైఎస్ఆర్ సిపీ మండల నాయకులు,
కలసపాడు (మం)
డి. క్రిష్ణారెడ్డి
వైఎస్ఆర్ సిపీ మండల నాయకులు,
కలసపాడు (మం)
జి. పెద్దిరెడ్డి
మాజి సర్పంచ్, లింగారెడ్డిపల్లి,
కలసపాడు (మం)
పోకల రామక్రిష్ణారెడ్డి
డైరెక్టర్,
ఎ.పి. టూరిజం
బి. బాల అంకిరెడ్డి
మాజి సర్పంచ్,
ఇ-రామాపురం
జి. నారాయణరెడ్డి
మాజి సర్పంచ్
ఇ-తంబళ్ళపల్లె
దేశాయి చరణ్ రెడ్డి
వై.యస్.ఆర్.సీ.పీ. యువనాయకులు
శంఖవరం
పి. రామసుబ్బారెడ్డి
కన్వీనర్,
రాజుపాలెం
జి. వెంకటరెడ్డి
కాంట్రాక్టర్,
ఇ-తంబళ్ళపల్లె
కె. సుధ
కన్వీనర్
కలసపాడు
డి. రాధమ్మ
సర్పంచ్,
శంఖవరం
ఎన్. రమణమ్మ
సర్పంచ్,
పెండ్లిమర్రి
ఎం. నవీన్‌కుమార్
సర్పంచ్,
చెన్నుపల్లి
ఎస్. వెంకటయ్య
సర్పంచ్,
ఇ-రామాపురం
పి. గుర్రమ్మ
సర్పంచ్,
లింగారెడ్డిపల్లె
ఒ. సంజీవరాజు
సర్పంచ్,
ఇ-తంబళ్ళపల్లె
వావిళ్ళ గుర్రయ్య
వైస్ ఎంపీపీ
కలసపాడు (మం)
కె. దామోదర్‌రెడ్డి
ఎంపీటీసీ
తంబళ్ళపల్లె
ఎం. రామసుబ్బారెడ్డి
ఎంపీటీసీ
పిడుగుపల్లె
బి. నారాయణరెడ్డి
ఎంపీటీసీ
తెల్లపాడు
ఎస్. షరీఫ్
ఎంపీటీసీ
కలసపాడు
రమేష్‌బాబు
ఎంపీటీసీ
లింగారెడ్డిపల్లె
పి. నారాయణరెడ్డి
మాజీ సర్పంచ్
ముసల్‌రెడ్డిపల్లె
టి. నారాయణరెడ్డి
రెడ్డిపల్లె
డి. దేవేందర్‌రెడ్డి
శంఖవరం
ఎన్. శ్రీనివాసులరెడ్డి
రెడ్డిపల్లె
బి. అంకిరెడ్డి
రెడ్డిపల్లె
ఎన్. ఓబుల్‌రెడ్డి
ఇ-రామపురం
ఎ. కొండారెడ్డి
తెల్లపాడు
ఎ. రామచంద్రుడు
వైస్ సర్పంచ్, రాజుపాలెం
ఎ. సుమన్‌రెడ్డి
బ్రాహ్మణపల్లె
బి. నరసింహారెడ్డి
లింగారెడ్డిపల్లె
బి. పుల్లారెడ్డి
రామాపురం
బి. రామమోహన్‌రెడ్డి
ముదిరెడ్డి పల్లె
బి. సంటిరెడ్డి
రాజుపాలెం
బి. వెంకటరెడ్డి
దిగువపల్లె
డి. బాలయ్య
ఇ-రామాపురం
డి. జాన్‌బాబు
రాజుపాలెం
డి. సిద్దయ్య
ఇ-రామాపురం
బి. వెంకటరెడ్డి
తంబళ్ళపల్లె
జి. వెంకటేశ్వర్లు
రాజుపాలెం
జి. నారాయణ
కలసపాడు
కె. బోజి
కన్వీనర్, రెడ్డిపల్లె
కె. బాలఅంకిరెడ్డి
ఇ-రామాపురం
ఎల్. సింగరయ్య
రాజుపాలెం
ఎన్ రంగనాయకులు
రాజుపాలెం
ఎన్. వెంకటేశ్వర్లు
రాజుపాలెం
ఎన్ రామసుబ్బారెడ్డి
చెన్నరెడ్డిపల్లె
ఒ. బోజిరావ్
కన్వీనర్, సింగరాయపల్లె
ఓబులేసు
దిగువపల్లె
పి. మల్లేశ్వరరెడ్డి
రాజుపాలెం
పి. నారాయణరెడ్డి
రాజుపాలెం
పి. నారాయణ
ముదిరెడ్డిపల్లె
పి. పురుషోత్తంరెడ్డి
రాజుపాలెం
పి. రవీంద్రరెడ్డి
రాజుపాలెం
పి. ఉమామహేశ్వరరెడ్డి
దిగువపల్లె
పి. వెంకటేశ్వర్లు
కన్వీనర్
పి. రమణారెడ్డి
ఇ-రామాపురం
ఎస్. బాషా
కలసపాడు
ఎస్. హుసున్
కలసపాడు
ఎస్. నబిపీ దస్తగిరి
కన్వీనర్, రాజుపాలెం
ఎస్. నాగూర్‌వల్లి
రాజుపాలెం
ఎస్. ప్రతాప్‌రెడ్డి
రాజుపాలెం
టి. శేఖర్‌రెడ్డి
ఇ-రామాపురం
వి. ఈశ్వర్‌రెడ్డి
కన్వీనర్,
రాజుపాలెం
వి. జనార్ధన్‌రెడ్డి
సోషల్ మీడియా
జిల్లా కో-కన్వీనర్
వి. పిచ్చిరెడ్డి
రాజుపాలెం
వెంకటసుబ్బయ్య
కలసపాడు
వై. అంకిరెడ్డి
ఇ-రామాపురం
వై. అంకిరెడ్డి
ఇ-రామాపురం
వై. పెద్ద అంకిరెడ్డి
కన్వీనర్,
ఇ-రామాపురం
వై. అంకిరెడ్డి
ఇ-రామాపురం
వై. మోహన్‌రెడ్డి
ఇ-రామాపురం


జన్మదిన
శుభాకాంక్షలు
YSRCP
YSRCP
బద్వేలు నియోజకవర్గ అదనపు సమన్వయకర్త
మా ఆరాధ్య నాయకుడు
శ్రీ నల్లేరు విశ్వనాథరెడ్డి గారికి
మనసారా ఆత్మీయ
జన్మదిన శుభాకాంక్షలు
ఇట్లు
మీ ఆత్మీయ శ్రేయోభిలాషులు
బద్వేలు నియోజకవర్గం

క్లుప్తంగా

9న పంచాంగ శ్రవణం

ప్రొద్దుటూరు కల్చరల్: స్థానిక అగస్త్యేశ్వర స్వామి ఆలయంలో ఈ నెల 9న శ్రీ క్రోధినామ సంవత్సర ఉగాది సందర్భంగా పంచాంగ శ్రవణాన్ని నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ కొత్తమిద్దె రఘురామిరెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అగస్త్యేశ్వరస్వామికి, రాజరాజేశ్వరి అమ్మవారికి విశేష అభిషేకాలు, అర్చనలతో పాటు ప్రత్యేకంగా అలంకరిస్తామని పేర్కొన్నారు. సాయంత్రం 6 గంటలకు బీవీ రామకృష్ణయ్య సిద్ధాంతి క్రోధి నామ సంవత్సరంపై పంచాంగ శ్రవణం చేస్తారని భక్తులు పాల్గొనాలని ఆయన కోరారు.

నేడు పెద్దశెట్టిపల్లెకు నారా భువనేశ్వరి రాక

ప్రొద్దుటూరు కల్చరల్: టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు సతీమణి నారా భువనేశ్వరి గురువారం మండల పరిధిలోని పెద్ద శెట్టిపల్లె గ్రామానికి వస్తున్నట్లు టీడీపీ మండల అధ్యక్షుడు బి.బాబుల్‌రెడ్డి తెలిపారు. ప్రెస్‌క్లబ్‌లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చంద్రబాబును అరెస్టు చేసిన సమయంలో గుండెపోటుతో మరణించిన 1వ వార్డు మెంబర్ కూరపాటి రాధ కుటుంబాన్ని పరామర్శిస్తారని తెలిపారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలు కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు.

ఇఫ్తార్ విందు


లింగాలలో ఇఫ్తార్ విందులో పాల్గొన్న వైఎస్ అభిషేక్‌రెడ్డి

లింగాల : స్థానిక మసీదులో బుధవారం రాత్రి నిర్వహించిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో వైఎస్ అభిషేక్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. మండల యూత్‌కన్వీనర్ మనోహర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో కూడా ఆయన పాల్గొన్నారు. అదేవిధంగా మండలంలోని నాయకులు బాబురెడ్డి, మల్లికార్జునరెడ్డి, మండల కన్వీనర్ పివిసుబ్బారెడ్డి, కడప పార్లమెంటరీ కన్వీనర్లు సారెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి,వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వేముల : స్థానిక ముస్లిం సోదరులకు రంజాన్ మాసం పురస్కరించుకుని వైఎస్సార్‌సీపీ మండల ఇన్‌చార్జి నాగెళ్ల సాంబశివారెడ్డి, జడ్పీటీసీ కె.వెంకటబయపురెడ్డిలు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు.

సంక్షేమ సారథి జగన్‌ను మళ్లీ గెలిపించండి

ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి


వృద్ధురాలిని పలకరిస్తున్న ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి

దువ్వూరు: ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తూ అహర్నిశలు ప్రజల అభివృద్ధి కోసం పాటు పడే జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిగా గెలిపించాలని ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి కోరారు. బుధవారం మండలంలోని కృష్ణంపల్లె గ్రామంలో సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా ఎమ్మెల్యే రఘురామిరెడ్డి, ఎమ్మెల్సీ రమేష్‌యాదవ్, రాష్ట్ర వ్యవసాయ సలహాదారుడు ఇరగంరెడ్డి తిరుపాల్‌రెడ్డి, నియోజకవర్గ సమన్వయకర్త శెట్టిపల్లె నాగిరెడ్డి గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు. ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి తనను, ఎంపీ అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఎమ్మెల్యే కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ ఐదేళ్లలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేశామని, అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించామన్నారు. సచివాలయ వ్యవస్థ ద్వారా గ్రామాల్లో ప్రజలకు మెరుగైన సేవలు అందించామని, గ్రామాల్లోనే గ్రామ సచివాలయాలు, ఆర్బీకేలు, విలేజ్ హెల్త్ క్లినిక్‌లను నిర్మించి నాణ్యమైన వైద్యాన్ని ప్రజలకు అందించామని తెలిపారు. ప్రతి గ్రామ సచివాలయం పరిధిలో కోట్లాది రూపాయలతో ప్రజలకు అభివృద్ధి కార్యకరమాలు చేశామని వివరించారు. అమ్మ ఒడి, విద్యాదీవెన ద్వారా తల్లుల ఖాతాల్లో డబ్బు చేశామని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాట వేసిన ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందని కొనియాడారు.

వైద్య వ్యవస్థలో సమూల మార్పులు చేశాం

రైతు భరోసా ద్వారా ప్రతి రైతుకు ఏడాదికి రూ.13,500 అందించామన్నారు. మహిళా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తూ వైఎస్సార్ ఆసరా, వైఎస్సార్ చేయూత ద్వారా అక్కా చెల్లెమ్మలకు వారి ఖాతాల్లో డబ్బు జమ చేశామని తెలిపారు. నాడు-నేడు ద్వారా ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా తీర్చిదిద్దామని పేర్కొన్నారు. వైద్య వ్యవస్థలో సమూల మార్పులు తెచ్చామని, దేశంలో ఎక్కడా లేని విధంగా ఆరోగ్యశ్రీ వ్యయ పరిమితిని రూ.25 లక్షలకు పెంచి పేదల ఆరోగ్యానికి భరోసా ఇచ్చిన ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందని ప్రశంసలు గుప్పించారు. ఒక్క కృష్ణంపల్లె సచివాలయంలోనే ఈ ఐదేళ్లలో వివిధ ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల ద్వారా రూ.15.36 కోట్లు లబ్ధి చేకూరిందని తెలిపారు. అవ్వాతాతలకు ప్రతినెలా ఒకటో తేదీన వారు నిద్ర లేకముందే వలంటీర్లు పెన్షన్లు అందించేవారన్నారు. ఇది చూసిన చంద్రబాబు కడుపు మండి వలంటీర్లు పెన్షన్లు ఇవ్వకుండా అడ్డుకున్నారని ఆరోపించారు. మీకు, మీ కుటుంబానికి ఎవరు న్యాయం చేశారో వారికే ఓటు వేయాలని, ప్రతిపక్షాల మాటలు విని ప్రజలు మోసపోకూడదన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కానాల జయచంద్రారెడ్డి, జిల్లా వ్యవసాయ మండలి చైర్మన్ ఓబుళరెడ్డి, జెడ్పీటీసీ మేరువ కృష్ణయ్య, మాజీ ఎంపీపీ జెర్రి నడిపి ఓబయ్య, మండల సచివాలయాల కన్వీనర్ శంకర్‌రెడ్డి, మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ చిరాకి బాషా, నియోజకవర్గ జేసీఎస్ కన్వీనర్ ఓబుళరెడ్డి, నాయకులు బొంతపల్లె సుబ్బారెడ్డి, గోపిరెడ్డి శ్రీనివాసులరెడ్డి, కోగటం వీరారెడ్డి, తుమ్మల మస్తాన్‌రెడ్డి, గుత్రాల రామమునిరెడ్డి, సానేపల్లె కిరణ్‌కుమార్‌రెడ్డి, దువ్వూరు సొసైటీ చైర్మన్ విశ్వేశ్వరరెడ్డి, కృష్ణపల్లె సర్పంచ్ మేరువ నాగులు, ఎంపీటీసీ ఇమాంబీ, ఉపసర్పంచ్ యల్లారెడ్డి, షేక్ మహబూబ్‌బాషా, జమాల్ బాషా, విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

జగనన్నకు మద్దతిద్దాం


ప్రచారం నిర్వహిస్తున్న సుందర్‌రామిరెడ్డి, గోపాలస్వామి

బద్వేలు అర్బన్: సంక్షేమ సారథి జగనన్నకు మద్దతిద్దామని సివిల్‌సప్లయ్ కార్పొరేషన్ డైరెక్టర్ జి.సుందర్ రామిరెడ్డి, మున్సిపల్ వైస్‌చైర్మన్ వై.గోపాలస్వామి పిలుపునిచ్చారు. బుధవారం మున్సిపాలిటీ పరిధిలోని 19వ వార్డులోని విద్యానగర్, భాకరాపేట, భాకరాపేట ఎస్సీకాలనీలో ప్రజాదీవెన కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వం చేసిన మేలును ప్రజలకు వివరిస్తూ ఎంపీ అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సుధను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 14 ఏళ్ల ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబునాయుడు ఏనాడు పేదల సంక్షేమాన్ని పట్టించుకోలేదని విమర్శించారు. పేదలందరికి సంక్షేమ పథకాలు అందాలంటే తిరిగి రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గెలవాలన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు బుర్రి రాజాయాదవ్, సుధాకర్ యాదవ్, జయరామ్‌యాదవ్, చంటియ్య, రమణ, చరణ్, బూత్‌కన్వీనర్లు పాల్గొన్నారు.

మహబూబీయా గ్రూప్ వ్యవస్థాపకుడు మహబూబ్ సాహెబ్ మృతి

● సంతాపం తెలిపిన ఎమ్మెల్యే రఘురామిరెడ్డి, మాజీ మంత్రి డీఎల్

ఖాజీపేట: మహబూబియా గ్రూప్ సంస్థల వ్యవస్థాపకుడు అచ్చుకట్ల మహబూబ్ సాహెబ్ (92) అనారోగ్యం కారణంగా మృతి చెందారు. బుధవారం తెల్లవారుజామున మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే రఘురామిరెడ్డి జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యుడు అచ్చుకట్ల కరీముల్లా ఇంటికి వెళ్లి మహబూబ్ సాహెబ్ మృతదేహానికి నివాళి అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చారు.

ప్రముఖుల నివాళి

మహబూబ్ సాహెబ్ మృతి పట్ల మాజీ మంత్రి డాక్టర్ డీఎల్ రవీంద్రారెడ్డి, ఆయన సతీమణీ మాజీ ఎంపీపీ సుభద్రమ్మ నివాళి అర్పించారు. ఖాజీపేట మండలంలోని నాయకులు ఏపీఐఐసీ డైరెక్టర్ గంగాధర్‌రెడ్డి, మండల కన్వీనర్ మురళీమోహన్‌రెడ్డి, వక్ఫ్‌బోర్డు అధ్యక్షుడు మదీనా దస్తగిరి, రెడ్యం వెంకటసుబ్బారెడ్డి, మాజీ కేసీ కెనాల్ ప్రాజెక్ట్ కమిటీ అధ్యక్షుడు రెడ్యం చంద్రశేఖర్‌రెడ్డి, ఎంపీపీ అబుబకర్ సిద్దిక్, వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యానికి పునాది ఓటు


కవాతు నిర్వహిస్తున్న పోలీసులు

మైదుకూరు: ఓటు ప్రజాస్వామ్యానికి పునాది అని అందరూ నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని డీఎస్పీ వెంకటేశులు సూచించారు. ఓటర్లకు భరోసా కల్పిస్తూ బుధవారం మైదుకూరులో డీఎస్పీ వెంకటేశులు ఆధ్వర్యంలో పోలీసు, కేంద్ర సాయుధ బలగాలతో కవాతు నిర్వహించారు. రానున్న ఎన్నికల్లో స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలని, పోలీస్ శాఖ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. మైదుకూరు అర్బన్ సీఐ మస్తాన్, సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం మండలంలోని గంజికుంట, లెక్కలవారిపల్లె, గొల్లపల్లె గ్రామాల్లో పోలీసు, కేంద్ర సాయుధ బలగాలతో కవాతు నిర్వహించారు.

ప్రమాద బాధితులకు ఆర్థికసాయం

కడప కోటిరెడ్డిసర్కిల్ : రోడ్డు ప్రమాదానికి గురై గాయాలపాలైన బీసీ సంక్షేమ సంఘం ప్రచార కార్యదర్శి నంద్యాల సుబ్బరాయుడుకు ఆ సంఘం నాయకులు బుధవారం రూ.10 వేల ఆర్థికసాయం అందజేశారు. కడప రెండో డివిజన్ చలమారెడ్డిపల్లిలో సుబ్బరాయుడిని పరామర్శించి వెళ్లి క్షతగాత్రుడిని పరామర్శించి నగదు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు బత్తల లింగమూర్తి, వర్కింగ్ ప్రెసిడెంట్ గోవిందు నాగరాజు పాల్గొన్నారు.

జగనన్నతోనే అన్ని వర్గాలకు న్యాయం


ఎన్నికల ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

పెద్దముడియం : రాష్ట్రంలో అన్ని వర్గాలకు సమన్యాయం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యమైందని జమ్మలమడుగు వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ మూలె సుధీర్‌రెడ్డి తెలిపారు. బుధవారం మండలంలోని పాలూరు, నాగరాజుపల్లె గ్రామంలో ఆయన మండల వైఎస్సార్‌సీపీ నాయకుడు పొన్నపురెడ్డి గిరిధర్‌రెడ్డితో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. ప్రతిపక్ష పార్టీలు పన్నుతున్న కుట్రలకు లొంగకుండా ప్రజల సంక్షేమాన్ని కాంక్షించే వైఎస్సార్‌సీపీకి అండగా నిలవాలని పిలుపునిచ్చారు. జగనన్న ఐదేళ్ల పాలనలో మీ కుటుంబానికి మేలు జరిగి ఉంటే ఫ్యాను గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీ అభ్యర్థిగా వైఎస్ అవినాష్ రెడ్డిని అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. మండల కన్వీనర్ చవ్వా కృష్ణారెడ్డి, ప్రసాద్‌రెడ్డి, గో పాల్‌రెడ్డి, సాంబశివారెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

చంద్రబాబుకు తగిన బుద్ధి చేప్పాలి

వీరపునాయునిపల్లె : మే 13వ తేదీన జరిగే ఎన్నికల్లో చంద్రబాబునాయుడుకు తగిన బుద్ధి చెప్పాలని కమలాపురం ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి ప్రజలను కోరా రు. బుధవారం మండలంలోని అనిమెల గ్రామంలో ఆయన ఇంటింటి ప్రచారంలో పాల్గొని మాట్లాడారు. చంద్రబాబునాయుడులో దాగి ఉన్న రాక్షసత్వం బయట పడిందన్నారు. చంద్రబాబు ప్రస్తుతం ఎన్నికల వేల కుట్ర పూరితంగా వలంటీర్ సేవలను అడ్డుకున్నారన్నారు. ప్రస్తుతం పింఛన్ కోసం పడిగాపులు కాయాల్సి వస్తోందన్నారు. చంద్రబాబుకు వారి ఉసురు కొట్టుకోకపోదన్నారు. రాష్ట్ర మైనింగ్ డైరెక్టర్ వీరప్రతాప్‌రెడ్డి, మండల అధ్యక్షుడు రఘునాథ్‌రెడ్డి, సర్పంచ్ నరేష్‌రెడ్డి, పాల్గొన్నారు.

నిత్యావసర సరుకుల పంపిణీ


నిత్యావసర సరుకులు పంపిణీ చేస్తున్న అసోసియేషన్ నాయకులు

బద్వేలు అర్బన్: జమాయితే ఇస్లాం మాస్క్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని బుధవారం స్థానిక అల్లాబకాష్ రైస్‌మిల్లులో 70 ముస్లిం కుటుంబాలకు బస్తా బియ్యంతో పాటు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జమాయితే ఇస్లాం మాస్క్ అసోసియేషన్ అధ్యక్షుడు అల్లాబకాష్, సెక్రటరీలు సరిటాల మౌలాలి, బాబ్జీలు మాట్లాడుతూ పేద ముస్లిం కుటుంబాలు సంతోషంగా పండుగను జరుపుకోవాలనే ఉద్దేశంతో మూడేళ్లుగా బియ్యం, నిత్యావసర సరుకులు పంపిణీ చేస్తున్నామని, అల్లా దయతో ఇకపై కూడా ప్రతి నెల పేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో మాస్క్ అసోసియేషన్ నాయకులు కరీముల్లా, ఉమర్, నూరుల్లా, మహబూబ్‌బాషా, ఖాదర్ బాషా, జమాల్‌వలి, బాబు, అంజాద్ పాల్గొన్నారు.



పేదరిక నిర్మూలనే జగనన్న లక్ష్యం

ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి

ప్రొద్దుటూరు : పేదరిక నిర్మూలనే జగనన్న లక్ష్యమని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి పేర్కొన్నారు. అందుకోసం వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం సక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. మండల పరిధిలోని సోములవారిపల్లె గ్రామ పంచాయతీ 4, 5 ఎంపీటీసీల పరిధిలో ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి, ఆయన సతీమణి రాచమల్లు రమాదేవి బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సమాజంలో అన్ని వర్గాలు సమానంగా జీవించాలనే లక్ష్యంతోనే ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేసిందన్నారు. ఎమ్మెల్యేగా తనకు, ఎంపీగా వైఎస్ అవినాష్‌రెడ్డికి ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో ఎంపీపీ సానబోయిన శేఖర్ యాదవ్, సర్పంచ్ మోపూరి ప్రశాంతి, మాజీ సర్పంచ్ గోపిరెడ్డి రమణయ్య, జెడ్పీటీసీ కోఆప్షన్ మాజీ సభ్యుడు అక్బర్, ఎంపీటీసీలు బోస్, మాబాషా, ఉపసర్పంచ్ మార్తల కృష్ణారెడ్డి, నాయకులు గోటూరు వెంకటేష్, సెల్ సుబ్బయ్య, భూమిరెడ్డి నాగార్జునరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ మార్తల ఓబుళరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ పాతకోట బంగారు మునిరెడ్డి, గోసా మనోహర్, మాజీ జెడ్పీటీసీ గోర్ల రామలక్ష్మి సుబ్బయ్య, మాజీ కౌన్సిలర్ పాతకోట కృష్ణవేణి, వైఎస్సార్‌సీపీ చేనేత విభాగం జిల్లా అధ్యక్షురాలు మద్దూరి దేవి, పద్మశాలీయ ఏవా సేవా సంఘం పట్టణాధ్యక్షుడు అగ్గారపు శ్రీనివాసులు, నగర కార్పొరేషన్ డైరెక్టర్ ఉప్పర మురళి తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డిని సత్కరించిన యువకుడు

నేడు ప్రొద్దుటూరుకు ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి రాక

ప్రొద్దుటూరు క్రైం : ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి గురువారం ప్రొద్దుటూరుకు రానున్నట్లు ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి తెలిపారు. ఉదయం 11 గంటలకు మున్సిపల్ గాంధీపార్కు సమీపంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయానికి వస్తారని పేర్కొన్నారు. మధ్యాహ్నం 12 గంటలకు లింగాపురంలోని మాజీ ఎమ్మెల్యే ఎంవీ రమణారెడ్డి ఇంటికి వెళ్తారని చెప్పారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరు కావాలని ఎమ్మెల్యే రాచమల్లు కోరారు.

కార్పొరేట్ విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలి

కడప వైఎస్ఆర్ సర్కిల్ : అక్రమ అడ్మిషన్లు నిర్వహిస్తున్న ప్రైవేటు కార్పొరేట్ విద్యా సంస్థలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని గ్రేటర్ రాయలసీమ విద్యార్థి యువజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి.ఎం. ఓబులేసు డిమాండ్ చేశారు. కడప నగరంలోని జీఆర్ఎస్‌వైఎఫ్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యా సంవత్సరం ప్రారంభం కాక మునుపే ప్రైవేటు కార్పొరేట్ విద్యా సంస్థల యాజమాన్యం అత్యుత్సాహంతో విద్యార్థి తల్లిదండ్రులను మభ్యపెట్టి ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అడ్మిషన్లు నిర్వహిస్తున్నారని తెలిపారు ఎన్టీఆర్ జిల్లా నందిగామ శ్రీచైతన్య విద్యా సంస్థలో పనిచేస్తున్న ఉపాధ్యాయురాలు స్వరూపరాణి వడదెబ్బకు గురై మరణించారని గుర్తు చేశారు. విద్యా శాఖ అధికారులు మాముళ్ల మత్తులో పడి పట్టీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఆ విద్యా సంస్థలపై చర్యలు తీసుకోకపోతే ప్రత్యక్ష ఆందోళనలకు సిద్ధమవుతామని హెచ్చరించారు.

నిత్యకృషీవలుడు విశ్వనాథుడు

కాశినాయన : మధ్యతరగతి రైతు కుటుంబంలో పుట్టిన నల్లేరు విశ్వనాథరెడ్డికి వ్యవసాయంపై మక్కువ. వ్యవసాయంలో ఉద్యానవన పంటలపై దృష్టి సారించి మంచి దిగుబడిని సాధించి ఉత్తమ రైతుగా ఆయన పేరు గడించారు. రాజకీయ, వ్యాపార రంగాల్లో కూడా మంచి పేరు తెచ్చుకున్నారు. వ్యాపారవేత్తగా పలు విత్తన కంపెనీల్లో ఆర్గనైజర్‌గా పనిచేస్తూ కాశినాయన, కలసపాడు, పోరుమామిళ్ల, బి.కోడూరు మండలాల్లో పది వేల ఎకరాల్లో సజ్జలు, మొక్కజొన్న, పొద్దుతిరుగుడు పంటల విత్తనాలను రైతులకు పంపిణీ చేసి మంచి దిగుబడి సాధించేందుకు కృషి చేశారు. రాజకీయాలపై ఆసక్తితో 2001లో రాజకీయాల్లో చేరిన ఆయన.. మండలంలో ఓటమి ఎరుగని నేతగా గుర్తింపు తెచ్చుకున్నారు. దివంగత మహానేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మండల సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లి పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టారు. కాశినాయన మండలం ఏర్పాటుకు కృషి చేశారు. వైఎస్సార్ హయాంలో బీటీ, సీసీ రోడ్లతో పాటు విద్యుత్ సబ్‌స్టేషన్లు మంజూరు చేయించారు. ప్రస్తుత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని కలిసి మండల సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తున్నారు. వైఎస్సార్‌సీపీ బద్వేలు నియోజకవర్గ అదనపు సమన్వయకర్తగా పనిచేస్తున్నారు. ప్రతి నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా అవసరాలను తీరుస్తూ అందరి చేత ప్రశంసలు అందుకుంటున్నారు.



ముఖ్యమంత్రి వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డితో నల్లేరు విశ్వనాథరెడ్డి (ఫైల్)

దాతృత్వానికి ప్రతీక రంజాన్

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అంజద్‌బాష

కడప కార్పొరేషన్ : పవిత్ర రంజాన్ మాసంలో జరిగే ఇఫ్తార్ విందు మతసామరస్యాన్ని పరిమళింపజేస్తాయని ఉప ముఖ్యమంత్రి ఎస్‌బీ.అంజద్ బాష పేర్కొన్నారు. 49వ డివిజన్‌లోని మక్కా మసీదులో బుధవారం సాయంత్రం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. అంజద్ బాష మాట్లాడుతూ పవిత్ర దైవారాధన, ధార్మిక చింతన, దాతృత్వానికి రంజాన్ మాసం ప్రతీక అన్నారు. మనిషి సత్ప్రవర్తనలో నడవడానికి రంజాన్ ఉపవాసాలు ఉపకరిస్తాయన్నారు. సామూహిక నమాజు పార్థనలు చేసిన అనంతరం అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో హారూన్ గ్రూప్ ఎండీ అహమ్మద్‌బాషా, పి. జయచంద్రారెడ్డి, వక్ఫ్‌బోర్డు డైరెక్టర్ అబ్దుల్ సుభాన్, జి.మధువర్ధన్ రెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, సుభాన్‌బాషా, కలీముల్లా, రిజ్వాన్ పాల్గొన్నారు.



ఇఫ్తార్ విందులో డిప్యూటీ సీఎం అంజద్‌బాషా, తదితరులు

సెలవు దినాల్లో తరగతులు వద్దు

ఆర్ఐవోకు విద్యార్థి సంఘాల వినతి

కడప ఎడ్యుకేషన్ : ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వేసవి సెలవు దినాల్లో తరగతులు నిర్వహిస్తున్న కళాశాలల గుర్తింపు రద్దుచేయాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేశాయి. ఇంటర్మీడియట్ ఆర్ఐవో వెంకటసుబ్బయ్యను తమ కార్యాలయంలో కలిసి బుధవారం వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఆల్ ఇండియా స్టూడెంట్ బ్లాక్ రాష్ట్ర కార్యదర్శి జయవర్ధన్, ప్రగతిశీల విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యదర్శి సుబ్బరాయుడు మాట్లాడుతూ జిల్లాలో నారాయణ జూనియర్ కళాశాలల యాజమాన్యం జెఈఈ, నీట్, ఎంసెట్ పేరుతో ద్వితీయ సంవత్సరం తరగతులను నిర్వహిస్తున్నారని ఆరోపించారు. శిక్షణ పేరుతో విద్యార్థుల తల్లితండ్రుల నుంచి వేల రుపాయల ఫీజులను వసూలు చేస్తున్నారన్నారు. ఈ విషయంలో ఇంటర్మీడియట్ అధికారులు స్పందించి సెలవుల్లో తరగతులను నిర్వహిస్తున్న కళాశాలలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



వలంటీర్లు స్వచ్ఛందంగా రాజీనామా

తొండూరు : వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి ప్రజలకు, ప్రభుత్వానికి వారధులుగా ఉన్న వలంటీర్లు స్వచ్ఛందంగా రాజీనామా చేశారు. బుధవారం మండలంలోని మల్లేల గ్రామానికి చెందిన 13 మంది వలంటీర్లు స్వచ్ఛందంగా తొండూరు ఎంపీడీఓ కార్యాలయానికి చేరుకుని ఎంపీడీఓ విష్ణుప్రసాద్‌కు తమ రాజీనామా పత్రాలను అందజేసి మాట్లాడారు. ప్రతిపక్షపార్టీలు తమపై అనుచిత వ్యాఖ్యలు చేసి మా మనసులను గాయపడేవిధంగా మాట్లాడారన్నారు. పింఛన్ పంపిణీ కా ర్యక్రమాల్లో కూడా మాపై అనుచిత వ్యాఖ్యలు చేయ డం పట్ల మనస్థాపానికి గురై రాజీనామా చేశామన్నారు.

ఎర్రగుంట్లలో..

ఎర్రగుంట్ల : మున్సిపల్ పరిధిలోని 2వ వార్డు సచివాలయంలో పనిచేస్తున్న 11 మంది వలంటీర్లు స్వచ్ఛందంగా రాజీనామా పత్రాలను బుధవారం వార్డు అడ్మిన్ సెక్రటరీతో కలసి మున్సిపల్ కమిషనర్ రామకృష్ణయ్యకు అందజేసి మాట్లాడారు. జమ్మలమడుగు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ మూలె సుధీర్‌రెడ్డి, కడప ఎంపీ అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డిల గెలుపు కోసం స్టార్ క్యాంపెయినర్‌లుగా ఉండి ప్రజలకు మన ప్రాంతానికి చేసిన అభివృద్ధి గురించి వివరించాలనే ఉద్దేశంతో తమ రాజీనామాలు చేసినట్లు వారు తెలిపారు.

జమ్మలమడుగులో..

జమ్మలమడుగు : మండలంలోని గూడెంచెరువు గ్రామానికి చెందిన 10 మంది వలంటీర్లు బుధవారం మండల పరిషత్ కార్యాలయంలోని మండలాధికారికి తమ రాజీనామా పత్రాలను అందజేసి మాట్లా డారు. టీడీపీ నాయకులు తమను వైఎస్సార్‌సీపీ కార్యకర్తలంటూ ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేసి తమను ప్రజా సేవ చేయకుండా అడ్డుపడ్డారన్నారు.

గండి నిత్యాన్నదానానికి రూ.లక్ష వితరణ



దాతలకు స్వామి వారి చిత్రపటాన్ని అందజేస్తున్న సహాయ కమిషనర్ ముకుందరెడ్డి

చక్రాయపేట : గండి వీరాంజనేయ స్వామి సన్నిధిలో జరిగే శాశ్వత నిత్యాన్నదాన పథకానికి బుధవారం రూ.1,00,116లు విరాళంగా వచ్చినట్లు ఆలయ సహాయ కమిషనర్ అలవలపాటి ముకుందరెడ్డి తెలిపారు. ఎర్రగుంట్ల పట్టణం మహేశ్వరనగర్‌కు చెందిన రైల్వే కాంట్రాక్టర్ తుంగా మహేశ్వరరెడ్డి ఆయన సతీమణి అమృతలక్ష్మిలు విరాళం మొత్తం ఇచ్చారన్నారు.వారికి ప్రత్యేక పూజలు చేయించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ చైర్మన్ కావలి కృష్ణతేజ, రాజారమేష్ తదితరులు పాల్గొన్నారు.





క్లుప్తంగా

కల్లూరు వలంటీర్లు రాజీనామా



రాజీనామా పత్రాలను చూపిస్తున్న వలంటీర్లు

ప్రొద్దుటూరు: మండలంలోని కల్లూరు గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న 18 మంది వలంటీర్లు బుధవారం తమ ఉద్యోగాలకు రాజీనామాలు చేశారు. రాజీనామా పత్రాలను సచివాలయ కార్యదర్శికి అందించారు. కొంత మంది దుర్మార్గులు తాము ప్రజలకు సేవ చేయకుండా అడ్డుకున్నారని, అందుకోసమే తాము ముక్కుమ్మడిగా రాజీనామా చేశామన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వాన్ని మళ్లీ గెలిపించేందుకు కృషి చేస్తామని తెలిపారు.

సంఘాన్ని అభివృద్ధి చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న బీకేఎస్ నాయకుడు కుమారస్వామి

రాజుపాళెం: కుముద్వతి తీరప్రాంత ఫార్మర్స్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ సంఘాన్ని అభివృద్ధి చేయాలని భారతీయ కిసాన్ సంఘ్ (బీకేఎస్) కేంద్ర నాయకులు కుమారస్వామి పేర్కొన్నారు. మండలంలోని వెల్లాల గ్రామంలోని సీతారామ కల్యాణ మండపంలో బుధవారం సాయంత్రం బీకేఎస్ జిల్లా అధ్యక్షుడు ఉమ్మడి సహదేవరెడ్డి అధ్యక్షత సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కుమారస్వామి మాట్లాడుతూ కుముద్వతి తీరప్రాంత ఫార్మర్స్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ పేరుతో సంఘాన్ని ఏర్పాటు చేసుకున్నారని, ఈ సంఘంలో 350 మంది చేరారని, మరికొంత మందిని చేర్పించాలని ఆయన సూచించారు. ఎప్పటికప్పుడు రైతుల సమస్యలను గుర్తించి పరిష్కారించాలని సూచించారు. కార్యక్రమంలో పర్లపాడు వెంకటసుబ్బారెడ్డి, గోపల్లె కేశవరెడ్డి, తొండలదిన్నె రామసుబ్బారెడ్డి, లీలావతమ్మ, కుమ్మరపల్లె తులసీశ్వర్‌రెడ్డి, సుబ్బిరెడ్డి, జనార్ధన్‌రెడ్డి, వెంకటశివారెడ్డి, ఆయా గ్రామాల్లోని రైతులు పాల్గొన్నారు.

చైన్ స్నాచర్ అరెస్ట్

కడప అర్బన్: కడప నగరంలోని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని హౌసింగ్ బోర్డ్ కాలనీలో మార్చి 3న సాయంత్రం 5:30 గంటల సమయంలో నల్లమారు జయప్రదమ్మ అనే వృద్ధ మహిళ వాకింగ్ చేస్తుండగా గుర్తు తెలియని వ్యక్తులు మోటార్‌సైకిల్‌లో వచ్చి బంగారు చైన్‌ను లాక్కెళ్లారు. కడప వన్‌టౌన్ సీఐ సి.భాస్కర్‌రెడ్డి ఆదేశాల మేరకు ఎస్ఐ రంగస్వామి ఆధ్వర్యంలో కేసు విచారణ చేపట్టారు. కడప నగరం చిలకల బావి సమీపంలో నివాసం వుంటున్న షేక్ అక్బర్ అలీ, మరో వ్యక్తితో కలిసి చైన్ స్నాచింగ్‌లకు పాల్పడినట్లు గుర్తించారు. షేక్ అక్బర్ అలీ వైవీ స్ట్రీట్‌లో రెండు బంగారు చైన్‌లు కుదువకు పెడుతుండగా ఎస్ఐ తమ సిబ్బందితో కలిసి అరెస్ట్ చేశారు. అతని వద్ద నుంచి రూ. 2.5 లక్షలు విలువ చేసే రెండు బంగారు చైన్‌లను రికవరీ చేశారు. మరో వ్యక్తి పరారీలో వున్నాడు.


రేపు కడప, కమలాపురం బలిజల సమావేశం

కడప కల్చరల్ : కడప నగరం వైఎస్ఆర్ ఆడిటోరియంలో శుక్రవారం ఉదయం 10.30 గంటలకు బలిజల ఆత్మీయ సమావేశం నిర్వహించనున్నట్లు నగర బలిజ ప్రముఖులు దాసరి శివప్రసాద్ తెలిపారు. ఈ సమావేశానికి ఉప ముఖ్యమంత్రి అంజద్‌బాషా, ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, మేయర్ సురేష్‌బాబు, కమలాపురం ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డితోపాటు ఇతర జిల్లా ప్రముఖులు పాల్గొంటారని అన్నారు. బలిజల అభ్యుదయానికి సంబంధించి పలు సంక్షేమ కార్యక్రమాల గురించి ఈ సమావేశంలో చర్చిస్తారని తెలిపారు. రెండు నియోజకవర్గాల బలిజలు తప్పక హాజరు కావాలని కోరారు.

డ్రైవర్ కుటుంబానికి సాయం

కడప కోటిరెడ్డిసర్కిల్ : నగరంలోని ఏఎస్ఆర్ నగర్‌లో నివసిస్తున్న ట్రాక్టర్ డ్రైవర్ క్రాంతి మూడు నెలల క్రితం కాళ్లు కోల్పోవడంతో అతడి కుటుంబం రోడ్డుపాలైంది. విషయం తెలుసుకున్న స్త్రీశక్తి సేవా సమితి బృందం ఆ కుటుంబానికి అండగా నిలిచింది. సంస్థ అధ్యక్షురాలు బెడుదూరు బాలసరస్వతి క్రాంతి కుటుంబానికి మూడు నెలలకు సరిపడా మూడు బస్తాల బియ్యం, నిత్యావసర సరుకులు, రూ.5వేల నగదు బుధవారం అందజేశారు.

వడదెబ్బ నివారణా మందుల పంపిణీ



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ సుస్మితారెడ్డి

కడప కోటిరెడ్డిసర్కిల్ : వడదెబ్బ తగలకుండా ఉండేందుకు నగరంలోని హోమియో కేర్ వైద్యులు డాక్టర్ జవహర్‌రెడ్డి, డాక్టర్ సుస్మితరెడ్డిలు కడప నగరంలోని ప్రధాన తపాలా కార్యాలయ సమీపంలో బుధవారం మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీజనల్ వ్యాధులకు హోమియో వైద్యం బాగా పనిచేస్తుందన్నారు. ఎండలు అధికంగా ఉండడంతో వడదెబ్బ తగలకుండా ఉండేందుకు మందుల పంపిణీ చేపట్టామన్నారు.

పండుటాకుల పడిగాపులు



ఖాజీపేట: సచివాలయం వద్ద పెన్షన్ కోసం వేచి ఉన్న వృద్ధులు



ప్రొద్దుటూరు: పెన్షన్ కోసం వచ్చిన వృద్ధుల పాట్లు

వారంతా పండుటాకులు, పేదలు, ప్రభుత్వమిచ్చే ఆసరా పెన్షన్‌తో ఇతరుల మీద ఆధారపడకుండా గౌరవంగా బతుకుతున్నారు. ప్రతి నెలా ఒకటో తేదీ తెల్లవారక ముందే వలంటీర్లు ఇంటి వద్దకు వచ్చి వైఎస్సార్ పెన్షన్ కానుకను అందించేవారు. ఈ కారణంగా వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులతోపాటు పెన్షన్లు తీసుకునేవారంతా సంతోషంగా ఉండేవారు. ప్రస్తుతం పరిస్థితి మారిపోయింది. సచివాయాల్లో, గుడిలో, బడిలోనూ అవ్వాతాతలు స్వయంగా వెళ్లి పెన్షన్ తీసుకోవాల్సి వచ్చింది. మండుటెండలో ఆటోల్లో మరికొంత మంది నడుచుకుంటూ వచ్చి క్యూలో నిలబడి పెన్షన్ తీసుకున్నారు. సాధారణంగా వలంటీర్లు ఇంటి వద్దకు వచ్చి పెన్షన్ ఇచ్చేవారని, చంద్రబాబు నిర్వాకం వలన తమకు అగచాట్లు వచ్చాయని లబ్ధిదారులు వాపోతున్నారు. ప్రతినెలా ఇంటి వద్ద హాయిగా పెన్షన్ తీసుకునే తాము ఇప్పుడు ఈ ఇబ్బందులు పడుతున్నామని వాపోతున్నారు.

ప్రొద్దుటూరు: ప్రొద్దుటూరు నియోజకవర్గంలో బుధవారం అంతంత మాత్రంగానే పెన్షన్ల పంపిణీ జరిగింది. ప్రతినెలా ఒకటో తేదీ వేకువజాము నుంచే పింఛన్ల పంపిణీ ప్రారంభించి సాయంత్రానికి వలంటీర్లు పూర్తి చేసేవారు. ప్రొద్దుటూరు మున్సిపాలిటీ పరిధిలోని 15,447 లబ్ధిదారులు ఉండగా, 2,683 మందికి మాత్రమే పంపిణీ చేశారు. ప్రొద్దుటూరు మండలంలో మొత్తం 13,775 మంది ఉండగా వీటిలో 20 శాతం కూడా పంపిణీ జరగలేదు. రాజుపాళెం మండలానికి సంబంధించి 4,808 పింఛన్లు ఉండగా 3,150 పింఛన్లు పంపిణీ చేశారు.

పెన్షన్ కోసం పాట్లు

గోపవరం: మండల వ్యాప్తంగా అన్ని సచివాలయాల పరిధిలో బుధవారం మధ్యాహ్నం నుంచి వృద్ధాప్య పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించడంతో పెన్షన్ తీసుకునేందుకు వృద్ధులు పడరాని పాట్లు పడ్డారు. ఇన్ని కష్టాలకు కారణమైన చంద్రబాబుపై వృద్ధులు, దివ్యాంగులు దుమ్మెత్తి పోస్తున్నారు. మండల వ్యాప్తంగా 6 సచివాలయాల పరిధిలో 2,705 మంది పెన్షన్‌దారులు ఉండగా మొదటి రోజు 713 మందికి సచివాలయ సిబ్బంది పెన్షన్లు పంపిణీ చేశారు.

పెన్షన్ కోసం అవస్థలు

రాజుపాళెం: వృద్ధులకు, దివ్యాగులకు, వితంతువుల పెన్షన్లను వలంటీర్లు ప్రతి నెలా ఒకటో తేదీన తెల్లవారక ముందే ఇంటి వద్దకు వెళ్లి పంపిణీ చేసేవారు. అయితే ఈ నెల నుంచి వలంటీర్లు పెన్షన్ పంపిణీ చేయవద్దని ఎన్నికల సంఘం ఆదేశించింది. ఈ క్రమంలో పెన్షన్ తీసుకునేందుకు లబ్ధిదారులంతా ఒకటో తేదీ నుంచి పడిగాపులు కాస్తున్నారు. 3వ తేదీ ఇస్తామని చెప్పడంతో తెల్లవారక ముందే వారు ఆయా గ్రామాల్లోని సచివాలయాల వద్దకు వెళ్లి పడిగాపులు కాశారు.



మైదుకూరు: పెన్షన్ కోసం వెళుతున్న వృద్ధులు

ఎండలో పడిగాపులు

కాశినాయన: మండలంలోని పెన్షన్‌దారులు పెన్షన్ డబ్బుల కోసం పడిగాపులు కాశారు. సచివాలయాల్లోనే పెన్షన్ పంపిణీ చేస్తుండటంతో వృద్ధులు, వికలాంగులు, వితంతువులు ఇబ్బందులు పడ్డారు. వరికుంట్ల సచివాలయానికి నాయునిపల్లె రెండు కిలోమీటర్ల దూరం ఉంటుంది. అక్కడికి వెళ్లి పెన్షన్ తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని వృద్ధులు వాపోయారు. నరసాపురంలో పెన్షన్ కోసం వెళ్తూ ఓ వృద్ధురాలు కిందపడి తలకు స్వల్పగాయమైంది.

దివ్యాంగులైనా రావాల్సిందే



దివ్యాంగులైనా పెన్షన్ కోసం సచివాలయాలకు రావాలని అధికారులు తెలిపారు. పెన్షన్ తీసుకునేందుకు నేను వచ్చాను. మండుటెండలో తాగడానికి నీళ్లు కూడా అందుబాటులో లేవు. – బద్రి, ప్రొద్దుటూరు.

బాబుకు మా ఉసురు తగులుతుంది



ఐదేళ్లుగా ఒకటో తేదీన తెల్లవారక ముందే మా ఇంటికే వచ్చి పెన్షన్ ఇచ్చేవారు. కానీ ఇప్పుడు సచివాలయానికి వచ్చి పెన్షన్ తీసుకోమంటున్నారు. చంద్రబాబు మా ఉసురు తగులుతుంది. ఇంటి వద్దనే పెన్షన్ అందించాలి. –షేక్‌మహబూబ్‌బీ, వరికుంట్ల, కాశినాయన మండలం



మైదుకూరు: నడవలేని స్థితిలో ఉన్న ఓ వృద్ధుణ్ని సచివాలయానికి తొడుకొని వెళుతున్న మరో వృద్ధుడు



రాజుపాళెంలో పెన్షన్ ఇవ్వకపోవడంతో వెళ్లిపోతున్న వృద్ధులు

ఎదురుచూపులు

ఖాజీపేట: ఖాజీపేట మండలంలో పెన్షన్ కోసం వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులు అవస్థలు పడ్డారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇంటి వద్దకే ఒకటో తేదీన వలెంటీర్ల ద్వారా పెన్షన్ అందిస్తున్నారు. టీడీపీ నేతలు ఎన్నికల కమిషన్‌కు ఆదేశాల మేరకు వలంటీర్లు పెన్షన్ పంపిణీ చేయలేదు.

మండుటెండలో కష్టాలు

మైదుకూరు: సూర్యుడు ఉదయించక ముందే తలుపు తట్టి వలంటీర్లు పెన్షన్ అందించే కాలం పోయి.. మండుటెండలో సచివాలయం వద్దకు వచ్చి పెన్షన్ డబ్బులు తీసుకునే ఖర్మ పట్టిందంటూ మైదుకూరులో బుధవారం పలువురు పెన్షనర్లు గోడు వెళ్లబోసుకున్నారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు సచివాలయాల వద్ద సచివాలయ సిబ్బంది పంపిణీ చేశారు. పెన్షన్ కోసం వచ్చే వృద్ధులు, వికలాంగుల ఎండతో తల్లడిల్లిపోయారు. తమకు ఇన్ని ఇబ్బందులు కలిగేలా చేస్తున్న వారికి తమ ఉసురు తగులుతుందని పలువురు లబ్ధిదారులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

దువ్వూరు మండలంలో..

దువ్వూరు: మండలంలో ప్రతి నెలా ఒకటో తేదీనే వలంటీర్లు ఇళ్ల వద్దకు వెళ్లి అవ్వాతాతలకు, దివ్యాంగులకు, వితంతువులకు పెన్షన్లు పంపిణీ చేసేవారు. అయితే ఎన్నికల కమిషన్ వలంటీర్లు పెన్షన్ పంపిణీ చేయొద్దని ఆదేశించడంతో సచివాలయ సిబ్బంది బుధవారం పెన్షన్‌లు పంపిణీ చేశారు. వృద్ధులు, దివ్యాంగులు మండుటెండలో నడుచుకూంటూ పెన్షన్ కోసం పడిగాపులు కాశారు.

బ్రహ్మంగారిమఠం మండలంలో..

బ్రహ్మంగారిమఠం: వలంటీర్లు అందుబాటులో లేకపోవడంతో పెన్షన్ పంపిణీ సక్రమంగా సాగలేదు. దీంతో మండుటెండలో వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులు అవస్థలు పడ్డారు. టీడీపీ నేతలు ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేయడం వలనే ఇబ్బందులు పడుతున్నామని పెన్షన్‌దారులు వాపోయారు.



చాపాడు: సోమాపురం సచివాలయంలో పెన్షన్ పంపిణీ చేస్తున్న సిబ్బంది



దువ్వూరు: పెన్షన్ కోసం సచివాలయం వద్ద వృద్ధుల పడిగాపులు



బి.కోడూరు: సచివాలయం వద్ద పెన్షన్ కోసం ఎదురుచూస్తున్న వృద్ధులు



బి.మఠం: సోమిరెడ్డిపల్లెలో పెన్షన్ కోసం ఎదురుచూస్తున్న వృద్ధులు

సంక్షేమ సారథి జగన్నను గెలిపించండి

- హామీలన్నీ అమలు చేశాం
- ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధ



ఎన్నికల ప్రచారం చేస్తున్న ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధ

అట్లూరు: సంక్షేమ సారథి జగన్నను గెలిపించాలని ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధ కోరారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూర్చాలని లక్ష్యంగా పెట్టుకున్నారని, అందులో భాగంగా ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు ఫలాలు అందించారని వారు పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని ముత్తుకూరు గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికి వెళ్లి ఎమ్మెల్యే డాక్టర్ సుధ, ఎంపీ వైఎస్‌అవినాష్‌రెడ్డిని గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో డీఎల్‌డీఏ చైర్మన్ మాధవరెడ్డి, మండల సచివాలయాల కన్వీనర్ ఎం.మల్లికార్జునరెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా సంయుక్త కార్యదర్శి అందూరు రామకృష్ణారెడ్డి, యువజన విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి కె.గంగిరెడ్డి, సర్పంచ్‌లు పద్మకుమారి, ముడమాల విష్ణువర్ధన్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు సుబ్బారెడ్డి, మండల నాయకులు ఇరగంరెడ్డి భాస్కర్‌రెడ్డి, రాజారెడ్డి, బోవిళ్లవీరారెడ్డి, శ్రీనివాసులరెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, గంగిరెడ్డి పాల్గొన్నారు.

ఫ్యాన్ గుర్తుకు ఓటేయండి

బి.కోడూరు: 2019 ఎన్నికల్లో వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఇచ్చిన ప్రతి హామీని అమలు చేశామని, హామీలన్నీ పూర్తి చేసిన ఏకైక ప్రభుత్వం వైఎస్సార్‌సీపీ ప్రభుత్వమేనని ఎమ్మెల్యే పేర్కొన్నారు. బుధవారం మండలంలోని మేకవారిపల్లె ఎస్సీకాలనీ, పాతూరు, కొత్తూరు, శ్రీరామ్‌నగర్ గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ యువ నాయకులు దేవసాని ఆదిత్య రెడ్డితో కలిసి ఎమ్మెల్యే ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల ముందు ప్రవేశపెట్టిన నవరత్నాలు పథకాలతోపాటు ఇవ్వని హామీలను కూడా నెరవేర్చి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారని కొనియాడారు. తిరిగి సంక్షేమ పథకాలు, అభివృద్ధి కొనసాగాలంటే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి రావాలని, అందుకోసం ప్రతిఒక్కరూ ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. పార్టీలకు అతీతంగా అర్హతే ప్రామాణికంగా అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు అందించామని తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి, జెడ్పీటీసీ దావీదు, మండల ఉపాధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డి, సర్పంచ్‌లు జయరామిరెడ్డి, మునిరెడ్డి, రామసుబ్బారెడ్డి, మాజీ సర్పంచ్‌లు తిరుపతిరెడ్డి, లక్ష్మీనరసారెడ్డి, శేషారెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు ఓబుల్‌రెడ్డి, కేశవరెడ్డి, పోలిరెడ్డి, రుద్రవరం రాము, వెంకటసుబ్బారెడ్డి, రామిరెడ్డి, ప్రహల్లాదరెడ్డి, రమణారెడ్డి, చెన్నయ్య, సిద్దు బాలసుబ్బారెడ్డి, రామలక్ష్మిరెడ్డి, రామిరెడ్డి, చాపాటి సాయి పాల్గొన్నారు.

పెన్షనర్లు ఇబ్బంది పడకుండా చూడండి

పోరుమామిళ్ల: వృద్ధులకు, దివ్యాంగులకు ఒకటో తేదీన అందాల్సిన పెన్షన్లు 3వ తేదీ నుంచి అందించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేసిందని ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ టీడీపీ నాయకుల కుట్రల వల్ల కేంద్ర ఎన్నికల సంఘం ఉత్తర్వుల మేరకు సామాజిక పెన్షన్లు అందించే వలంటీర్లు అవ్వాతాతలకు, దివ్యాంగులకు ఇంటి వద్దకు వెళ్లి ఇవ్వలేకపోతున్నారన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు సచివాలయాల వద్ద అందుబాటులో ఉండి పెన్షన్ కోసం వచ్చిన లబ్ధిదారులు ఇబ్బంది పడకుండా చూడాలని ఎమ్మెల్సీ గోవిందరెడ్డి విజ్ఞప్తి చేశారు.

నేడు టి.సంద్రపల్లెలో ప్రచారం

గోపవరం: మండలంలోని టి.సంద్రపల్లె గ్రామ పంచాయతీలో గురువారం ఎమ్మెల్సీ డీసీగోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధ ఇంటిటి ప్రచారం చేస్తారని వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు గోపవరం మల్లికార్జున రెడ్డి తెలిపారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

టీజీపీ పార్కు పనుల పరిశీలన



అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న కమిషనర్ ప్రవీణ్‌చంద్

కడప కార్పొరేషన్ : కడప నగరంలోని తెలుగుగంగ కాలనీ సమీపంలో నిర్మిస్తున్న పార్కు పనులను వేగవంతం చేయాలని నగర పాలక కమిషనర్ జీఎస్ఎస్.ప్రవీణ్‌చంద్ ఆదేశించారు. మార్నింగ్ విజిట్‌లో భాగంగా ఆయన టీజీపీ పార్కుతోపాటు గాంధీప్లాజా, మున్సిపల్ స్టేడియంలో జరుగుతున్న పనులను బుధవారం పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ పార్కులో బ్యాడ్మింటన్ కోర్టు, బాస్కెట్‌బాల్ కోర్టు నిర్మించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నికల అనంతరం జిమ్ పరికరాలు, రీఛార్జ్ పిట్, రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ సిస్టమ్ ఏర్పాటుచేయాలని కోరారు. గాంధీ ప్లాజా పనులు డిజైన్ ప్రకారం పూర్తిచేయాలని, మున్సిపల్ స్టేడియంలో జరుగుతున్న పనులను వేగవంతం చేయాలని కోరారు. వినాయక్‌నగర్ జీటీఎస్ సమీపంలో కొత్త ఎంసీసీ నిర్మాణానికి ప్రణాళిక రూపొందించు కోవాలన్నారు. అన్నమయ్య జంక్షన్ నుంచి క్రిష్ణా సర్కిల్ వరకూ నిర్మిస్తున్న పనులను పరిశీలించారు. ర్యాంపును కూల్చివేసి పార్కింగ్ స్థలం ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నగరపాలక ఇంజినీరింగ్, హార్టికల్చర్ అధికారులు పాల్గొన్నారు.

ఆటిజం వ్యాధి నివారణపై అవగాహన

కడప అర్బన్ : పిల్లలలో వున్న ఆటిజం వ్యాధి నివారణపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ కె. నాగరాజు తెలిపారు. ప్రపంచ ఆటిజం అవగాహన వారోత్సవాల సందర్భంగా కడప ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి(రిమ్స్) ఆవరణంలో జరిగిన సమావేశంలో డాక్టర్ కె. నాగరాజు మాట్లాడుతూ పిల్లలలో మెదడు ఎదుగుదల సరిగా లేకపోయినా, వారి ప్రవర్తనలో తేడాలున్నా తల్లిదండ్రులు తమ పిల్లలను వైద్యుల వద్దకు తీసుకువెళ్లి పరీక్షలు చేయించాలన్నారు. ఆటిజం వ్యాధి నివారణలో తల్లిదండ్రుల పాత్ర కీలకంగా వుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ పిడియాట్రిక్ ఎగ్జిక్యూటివ్ బోర్డ్ సభ్యులు, ప్రముఖ చిన్న పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ ఓబుల్ రెడ్డి, ఐఏపీ కడప కోశాధికారి డాక్టర్ బాలకృష్ణ, ఐఎంహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటరాముడు, డిఈఐసి సిబ్బంది పాల్గొన్నారు.

ప్రవేశాలు పెరిగేలా చర్యలు



మాట్లాడుతున్న ఏఎఫ్‌యూ వీసీ, రిజిస్ట్రార్

ఏఎఫ్‌యూ: కడపలోని డాక్టర్ వైఎస్ఆర్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ విశ్వవిద్యాలయంలో నిర్వహిస్తున్న కోర్సుల్లో ప్రవేశాలు పెరిగేలా చర్యలు చేపట్టాలని విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ ఆచార్య బి.అంజనేయప్రసాద్ పేర్కొన్నారు. బుధవారం విశ్వవిద్యాలయంలో 2024–25 విద్యాసంవత్సరానికి ప్రవేశాలపై వివిధ విభాగాల కోఆర్డినేటర్లతో ఆయన సమావేశమయ్యారు. వీసీ మాట్లాడుతూ రాష్ట్రంలోనే ప్రత్యేక కోర్సులు ఉన్న విశ్వవిద్యాలయంలో ప్రవేశాలు పెరిగేలా విద్యార్థుల్లో అవగాహన కల్పించాలన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య ఇ.సి.సురేంద్రనాథ్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన బోధన అందించడంతోపాటు ప్రాక్టికల్స్ చక్కగా చేయించాలన్నారు.

పుణ్య సాధన కోసం తరావీ

- మసీదుల్లో ప్రతి రోజూ పఠనం
- మాసమంతా ఖురాన్ ఆరాధన



కడప కల్చరల్ : రంజాన్ మాసమంతా ఎన్నో ప్రత్యేకతలు ఉన్నాయి. సామాన్యుడిని సైతం విశ్వాస పాత్రునిగా, పవిత్రునిగా తీర్చిదిద్దే మాసం. దివ్య ఖురాన్ దివి నుంచి భువికి అరుదెంచిన మాసం. తరావీల పఠనంతో జీవితాన్ని తరింపజేసుకునే అవకాశం కల్పించిన మాసం. పాపాలను దహించి పండు వెన్నెలను ప్రసాదించే మాసం. రంజాన్ మాసంలో తరావీల పఠనం ముఖ్యమైనది. ఈ నెలలో ఏకేశ్వరుడైన అల్లాహ్ మానవాళికి అందించిన అద్భుత వరాల గ్రంథం దివ్య ఖురాన్ గుర్తుకు రాక మానదు. మానవాళికి దివ్యమైన వరంలా అందిన ఈ గ్రంథాన్ని చదవగలిగిన వారు పూర్వం తక్కువ శాతం ఉండేవారు. ఒకవేళ ఈ గ్రంథం ఆసక్తితో చదవాలనుకున్నా దాన్ని సంపూర్ణంగా సవివరంగా బోధించే గురువుల సంఖ్య తక్కువగా ఉండేది. దీంతో అందరూ ఈ గ్రంథం పట్ల పరిజ్ఞానం కలిగి ఉండేవారు కాదు. ఈ అసంతృప్తిని సర్వ ఇస్లాం విశ్వాసుల నుంచి దూరం చేసేందుకు ఈ పవిత్ర రంజాన్ మాసం అద్భుతమైన అవకాశాన్నిస్తోంది. ఈ నెలలో ప్రతిరోజూ చేసే సాధారణ ప్రార్థనలతోపాటు దివ్య ఖురాన్ రోజుకు కొద్ది భాగం చొప్పున చదివి అవగాహన చేసుకుంటారు. ఈ అవకాశాన్ని కల్పించేది పవిత్ర రంజాన్ మాసం. ఈ మాసంలో రోజా (ఉపవాసం) కొనసాగుతున్న నేపథ్యంలో రంజాన్ మాసం ప్రత్యేకతగా భావించే తరావీ నమాజ్‌ల గురించిన పలువురు ఆధ్యాత్మిక వేత్తలు ఇలా తెలియజేస్తున్నారు.

జీవితానికి వరం

ప్రార్థనలతో మనుషులకు దైవ కృప లభిస్తుంది. ఆయన కరుణ వల్ల మంచి జీవితం, సుఖ శాంతులు లభిస్తాయి. అందుకే ఇతర మాసాల కంటే ఎక్కువగా ప్రార్థనలు చేసుకునే అవకాశాన్ని అల్లాహ్ ఈ మాసంలోనే కల్పించారు. ప్రతి ముస్లింకు తరావీ నమాజ్ పేరిట దివ్య గ్రంథాన్ని చదివే అదృష్టం లభిస్తుంది. దీంతో మిగతా మాసాలలో చేసిన ప్రార్థనల కంటే 70 రెట్లు అధికంగా పుణ్యం లభిస్తుంది. ప్రతిరోజూ ఇషా నమాజ్ తర్వాత నిలబడి తరావీ నమాజ్ చేస్తారు. తరావీ నమాజ్‌లను మసీదుల్లో 27 రోజుల్లో పూర్తి చేస్తారు. అలా పూర్తి చేసిన రోజును షబ్బే ఖద్ర్‌గా భావించి మరింత భక్తి ప్రపత్తులతో, దైవం పట్ల రెట్టింపు విశ్వాసంతో ఆ రాత్రి తరావీ నమాజ్ పూర్తి చేస్తారు. ఇందులో భాగంగా రోజూ 20 రకాత్‌లు చదివిస్తారు. పవిత్ర ఖురాన్ గ్రంథం మానవాళికి అల్లాహ్ ద్వారా ఈ దివ్య మాసంలో తరావీ నమాజ్‌ల ద్వారా ఆ గ్రంథాన్ని పూర్తిగా చదివిన పుణ్యఫలం లభిస్తుంది. దీంతో ముస్లింగా జన్మకు సంపూర్ణత చేకూరుతుంది.

విధానం ఇదీ

తరావీ నమాజ్‌ను రెండు రకాలుగా చదవాలి. ప్రతి రకాత్‌లో ఫాతెహా సూరాతోపాటు పవిత్ర ఖురాన్‌లోని ఏదైనా భాగాన్ని చదవవచ్చు. ప్రతి నాలుగు రకాత్‌ల మధ్య కొద్దిసేపు దువా చేయాలి. మసీదుల్లో దీనిని సామూహికంగా ఆచరిస్తారు. ముందురోజుల్లో పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా తరావీ నమాజ్‌లు చేయించే గురువులు జిల్లాలో ఎక్కువగా ఉండేవారు కాదు. అందుకే ఈ నెలంతా ప్రత్యేక నమాజ్‌లు చేయించేందుకు ఇతర ప్రాంతాల నుంచి నిపుణులైన హాఫీజ్‌లను పిలిపించుకునే వారు. ఇటీవలి కాలంలో ఇక్కడి మదరసాల కృషి వల్ల దివ్య ఖురాన్ గ్రంథ పఠనం చేసే వారి సంఖ్య గణనీయంగా పెరిగింది.